ప్రభుత్వ కళాశాలల్లో ఉత్తమ ఫలితాలు

ఇంటర్ పరీక్ష ఫలితాల్లో ప్రభుత్వ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారని ఆయా కళాశాల ప్రిన్సిపాళ్లు తెలిపారు. తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల, బాలుర కళాశాల విద్యార్థులు, సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర, బాలిక కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారని పేర్కొన్నారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు అధ్యాపకులు, తల్లిదండ్రులు అభినందించారు.



నుస్రా సుల్తానా బైపీసీ (993/1000) | ఎంపీసీలో వెంకటేశ్వరి 988 /1000



నుస్రత్ బేగం ఎంపీసీ 465 /470 | సఫూరా సిద్దిఖ బైపీసీ 438 /440

అనంతగిరి: శివారెడ్డిపేటలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు ఇంటర్‌లో సత్తా చాటారు. మొదటి సంవత్సరంలో 86 శాతం ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్‌లో 96 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మహబూబ్ ఫాతీమా తెలిపారు. ఫస్టియర్ ఎంపీసీలో నుస్రత్ బేగం 465 మార్కులు సాధించి టాపర్‌గా నిలవగా, బైపీసీలో సఫూరా సిద్దిఖ 438, సెకండియర్ ఎంపీసీలో వెంకటేశ్వరి 988, బైపీసీలో నుస్రా సుల్తానా 993తో టాపర్లుగా నిలిచారు.

టీజీఎస్‌డబ్ల్యూఆర్‌సీ బాలికల కళాశాల విద్యార్థినులు..



స్పందన ఎంపీసీ 465 /470 | భానుప్రియ బైపీసీ 429 /440 | లక్ష్మి ప్రసన్న ఎంపీసీ 986/1000

అనంతగిరి: వికారాబాద్ పట్టణం కొత్తగడిలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల కళాశాల విద్యార్థినులు ఇంటర్ ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు. ఫస్టియర్ ఎంపీసీలో 94.1శాతం, బైపీసీలో 100శాతం, సెకండియర్ ఎంపీసీలో 91.4శాతం, బైపీసీలో 94.8 శాతం పాసయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ సాయిలతా తెలిపారు.

సత్తాచాటిన టీజీడబ్ల్యూఆర్ఎస్ బాలుర కళాశాల..

అనంతగిరి: వికారాబాద్ బుగ్గ రోడ్డులోని అనంతగిరిపల్లి తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలుర కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో సత్తా చాటారు. ఫస్టియర్‌లో 68శాతం, సెకండియర్‌లో 84శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని ప్రిన్సిపాల్ ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

టీజీఎంఆర్‌జేసీ (బాలుర) విద్యార్థులు..

అనంతగిరి: వికారాబాద్ పట్టణం శివారెడ్డిపేటలోని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర కళాశాల విద్యార్థులు ఇంటర్‌లో సత్తా చాటారు. మొదటి సంవత్సరంలో 79శాతం ఉత్తీర్ణత సాధించారు. సెకండియర్‌లో 77 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ సత్యానంద్ తెలిపారు.

సంఘం లక్ష్మిబాయి గురుకుల విద్యార్థులు..

అనంతగిరి: వికారాబాద్‌లోని సంఘం లక్ష్మిబాయి గురుకుల బాలికల కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి సత్తా చాటారు. ఫస్టియర్‌లో 97శాతం ఉత్తీర్ణత సాధించగా, సెకండియర్‌లో 100శాతం ఉత్తీర్ణత సాధించారని ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకుగాను శృతి 464, భవానీ 463, బైపీసీలో 440 మార్కులకు గాను వైష్ణవి 433 మార్కులు సాధించగా, నందిని 429 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. సెకండియర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను కావలి నవ్యకీర్తి 993 మార్కులు సాధించగా, అక్షిత 986 మార్కులు, బైపీసీలో సంధ్యారాణి 991, స్పందన, కీర్తన అనే ఇద్దరు అమ్మాయిలకు 988 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు అభినందించారు.



శృతి ఎంపీసీ 464/470 | వైష్ణవి బైపీసీ 433/440



నవ్యకీర్తి ఎంపీసీ 993/1000 | సంధ్యారాణి బైపీసీ 991/1000

మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులు

తాండూరు రూరల్: ఇంటర్మీడియట్ మొదటి, రెండో సంవత్సరం ఫరీక్ష ఫలితాల్లో తాండూరు మండలం జినుగుర్తి గేటు వద్ద ఉన్న తెలంగాణ మోడల్ స్కూల్, కళాశాల విద్యార్థులు మెరిసారు. మొదటి సంవత్సరంలో 88 మంది విద్యార్థులు పరీక్ష రాయగ 54 మంది ఉత్తీర్ణులయ్యారు. రెండో సంవత్సరంలో 66 మందికి 47 మంది ఉత్తీర్ణత సాధించడంతో 71 శాతం వచ్చినట్లు ప్రిన్సిపాల్ శ్రీదేవి తెలిపారు.

కేజీబీవీలో...

ఐనెల్లి గ్రామ శివారులోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం(కేజీబీవీ)లో మొదటి సంవత్సరంలో 43 మంది విద్యార్థులకు గాను 35 మంది ఉత్తీర్ణత సాధించడంతో 85 శాతం ఉత్తీర్ణత నమోదైందని ప్రిన్సిపాల్ ఆశలత తెలిపారు. రెండో సంవత్సరంలో 40 మంది విద్యార్థులకు గాను 34 మంది విద్యార్థులు ఉత్తీరత సాధించడంతో 81 శాతం నమోదైంది.

గిరిజన గురుకుల కళాశాల్లో...

జినుగుర్తి గ్రామ శివారులోని తెలంగాణ గిరిజన బాలికల సంక్షేమ పాఠశాల, కళాశాలలో మొదటి సంవత్సరంలో 73 మంది విద్యార్థులకు గాను 56 మంది ఉత్తీర్ణత సాధించడంతో 76 శాతం నమోదైనట్లు ప్రిన్సిపాల్ విజయ తెలిపారు. రెండో సంవత్సరంలో 62 మంది విద్యార్థులకు 58 మంది ఉత్తీర్ణత సాధించడంతో 93 శాతం నమోదైందని పేర్కొన్నారు.

పెద్దేముల్‌లో....

పెద్దేముల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 50 మందికి గాను 12 మంది ఉత్తీర్ణత సాధించడంతో 24 శాతం నమోదయ్యింది. రెండో సంవత్సరంలో 45 మంది విద్యార్థులకు 19 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించడంతో 42శాతం నమోదయినట్లు కళాశాల సిబ్బంది తెలిపారు.

క్లుప్తంగా

నేడు ఎమ్మెల్యే బీఎంఆర్ పర్యటన

తాండూరు: పట్టణంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి బుధవారం పర్యటించనున్నట్లు క్యాంపు కార్యాలయ వర్గాలు పేర్కొన్నాయి. ఉదయం 11.30 గంటలకు పట్టణంలోని పొట్లి మహరాజ్ దేవాలయ నూతన పాలక మండలి సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరు కానున్నారు. మధ్యాహ్నం 3 గంటలకు సీతారాంపేట్ ఆంజనేయస్వామి దేవాలయ పాలక మండలి నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం, సాయంత్రం 5 గంటలకు సెయింట్ మార్క్స్ స్కూల్ ప్రాంగణంలో సహారా క్రికెట్ అకాడమిని ఎమ్మెల్యే ప్రారంభించనున్నట్లు తెలిపారు.

రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

పరిగి: సీసీ రోడ్డు నిర్మాణంతో ఏళ్ల నాటి రైతుల కల నెరవేరిందని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సత్యనారాయణరెడ్డి అన్నారు. మండల పరిధిలోని రాఘవపూర్ గ్రామంలో మంగళవారం ఎస్సీ సబ్‌ప్లాన్ కింద రూ.5 లక్ష నిధులతో చెరువు వైపు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వేమారెడ్డి, గ్రామస్తులు విజేందర్‌రెడ్డి, శ్రీనివాస్, ఆంజనేయులు, మల్లేశ్, శివకుమార్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



నందారంలో కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

దౌల్తాబాద్: ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర లభిస్తుందని మార్కెట్ కమిటీ డైరెక్టర్ నర్సిములు తెలిపారు. మండలంలోని నందారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వం మద్దతు ధరతో పాటు సన్నధాన్యానికి రూ.500 బోనస్ చెల్లిస్తుందని చెప్పారు. రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజశేఖర్‌రెడ్డి, తిమ్మారెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, గోపాల్‌రెడ్డి, పద్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధరిత్రి దినోత్సవం

పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటిన ఎంఈవో



మొక్కలు నాటుతున్న ఎంఈవో, ఉపాధ్యాయులు, విద్యార్థులు

దుద్యాల్: ధరిత్రి దినోత్సవం సందర్భంగా దుద్యాల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంఈవో విజయరామా రావు మంగళవారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ నేటి వాతావరణ పరిస్థితులలో భూ వాతావరణం అత్యధిక ఉష్ణంగా మారడంతో సంభవించే ఇబ్బందులను వివరించారు. వాతావరణం సమతుల్యంగా ఉండేవిధంగా ప్రతిఒక్కరూ అధిక సంఖ్యలో మొక్కలు నాటాలన్నారు. అత్యధిక ఔషధ గుణాలు ఉన్న మునగతో పాటు అధిక నీడను ఇచ్చే వివిధ రకాల మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవీందర్ గౌడ్, ముకుంద రెడ్డి, రమేశ్, మల్లప్ప, రవి నాయక్, సుధాకర్ రావ్, శ్రీనివాస్, విజయ్‌కుమార్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ గురుకులాల ఫలితాలు



విజయ సంకేతం చూపుతున్న గురుకుల బాలికల కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులు



మమత, బైపీసీ 992/1000 | అక్షిత, ఎంపీసీ 989/1000 | శ్రీలత, బైపీసీ 436 /440



నిఖిత, సెకండియర్ బైపీసీ 987/1000 | పావని రెడ్డి, ఎంపీసీ 431/470 | సుహానా బేగం, ఎంపీసీ 986 /1000

తాండూరు టౌన్: ఇంటర్మీడియట్ ఫలితాల్లో తాండూరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పరిధిలోని గురుకుల బాలికల కళాశాల విద్యార్థినులు సత్తా చాటారు. ఏకంగా స్టేట్ ఫస్ట్ మార్కు సాధించి ప్రభుత్వ గురుకులాలు, ప్రైవేటుకు ఏమాత్రం తీసిపోవని నిరూపించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థినులను కళాశాల ప్రిన్సిపాల్ ప్రవీణ, అధ్యాపకులు అభినందించారు.

టిజి సోషల్ వెల్ఫేర్ కళాశాలలో....

తెలంగాణ సోషల్ వెల్ఫేర్ కళాశాల (కోకట్) విద్యార్థినులు ఇంటర్ ఎంపీసీ ఫస్టియర్‌లో ఆర్ మాధురి 470 మార్కులకు గాను 457, బైపీసీలో ఎం శ్రీలత 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించారు. సెకండియర్ బైపీసీలో వై నిఖిత 987 మార్కులు, ఎంపీసీలో పి నందిని 974 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. మొత్తంగా కళాశాలలో ఫస్టియర్ 81 శాతం, సెకండియర్ 91 శాతం బాలికలు ఉత్తీర్ణులయ్యారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎం సరస్వతి, అధ్యాపక బృందం విద్యార్థినులను అభినందించారు.

టిజి మైనారిటీ గురుకుల కళాశాలలో....

టిజి మైనారిటీ బాలికల గురుకుల కళాశాలలో ఎంపీసీ ఫస్టియర్‌లో పావని రెడ్డి 470 మార్కులకు గాను 431, బైపీసీలో ఆస్మా 440 మార్కులకు గాను 428 మార్కులు సాధించారు. సెకండియర్ ఎంపీసీలో సుహానా బేగం 986 మార్కులు, బైపీసీలో ముస్కాన్ షరీఫ్ 979 మార్కులు సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. మొత్తంగా ఫస్టియర్‌లో 75 శాతం, సెకండియర్‌లో 90 శాతం విద్యార్థినులు ఉత్తీర్ణులయ్యారు. ఈసందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ స్వాతి రెడ్డి బాలికలకు అభినందనలు తెలిపారు.

ప్రభుత్వ జూనియర్ కళాశాలలో....

తాండూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ ఫస్టియర్ ఎంపీసీలో సాయిప్రసాద్ 470కి 387 మార్కులు, బైపిసిలో ఆర్షిన్ 440కి 395 మార్కులు, తాస్మియా 387, మహీన్ ఫాతిమా 385, అరుణాబాయి 380 మార్కులు, సిఈసిలో అశ్విత 500కు 429, జయశ్రీ 413 మార్కులు సాధించారు. ఒకేషనల్‌లో సంతోష్ 484, పున్నీబాయి 478 మార్కులు సాధించారు. సెకండియర్ బైపిసిలో సానియా 982, పి స్రవంతి 930, సోఫియా 912 మార్కులు సాధించారు. ఒకేషనల్‌లో నవిత 947, ఆఫియా బేగం 935, నాజ్నిన్ 934, ఆదిల్ 902 మార్కులు సాధించారు. మొత్తంగా ఫస్టియర్‌లో 36 శాతం, సెకండియర్‌లో 59.3 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ మల్లినాథప్ప తెలిపారు.

ఇంటర్‌లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు

దుద్యాల్: ఇంటర్ ఫలితాల్లో మండలానికి చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ మార్కులు సాధించారు. మండలంలోని హస్నాబాద్ గ్రామానికి చెందిన తుంకిమెట్ల మీనాక్షీ ఇంటర్ మొదటి సంవత్సరం ఎంపీసీలో 470 మార్కులకు గాను 467, హకీంపేట్ గ్రామానికి చెందిన డి. శ్రీహరి ఇంటర్ రెండవ సంవత్సరం ఎంపీసీలో 1000 మార్కులకు గాను 990 మార్కులు సాధించారు. గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చడంతో మండల వాసులు, తల్లిదండ్రులు వారిని అభినందిస్తున్నారు.



డి. శ్రీహరి (990/1000) | తుంకిమెట్ల మీనాక్షీ(467/470)

మోమిన్‌పేటలో 71శాతం ఉత్తీర్ణత

మోమిన్‌పేట: మోమిన్‌పేట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 71శాతం ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో 17మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 15మంది ఉత్తీర్ణులయ్యారు. సీఈసీలో 24మంది పరీక్ష రాయగా 14మంది ఉత్తీర్ణత సాధించారు. బైపీసీలో 88శాతం, సీఈసీలో 63శాతం ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో 750మార్కులు సాధించి కళాశాల టాపర్‌గా భాగ్యలక్ష్మి నిలిచారు. సీఈసీలో యూనిస్ లిల్లీ 856 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి తెలిపారు.



యూనిస్ లిల్లీ, సీఈసీ 856/1000

నవాబుపేటలో 58 శాతం పాస్



పల్లవి సీఈసీ 370/500 | అనూశ ఎంపీసీ 913/1000 | నికిత ఎంపీసీ 456 /470 | తేజశ్రీ బైపీసీ 413/440



నవ్య సీఈసీ 864/1000

నవాబుపేట: నవాబుపేట ఆదర్శ పాఠశాల(కళాశాల)లో ఇంటర్ రెండో సంవత్సరంలో 58 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఇంటర్ మొదటి సంవత్సరంలో 83 మంది పరీక్ష రాయగా 29 మంది పాస్ అయ్యారు. ఇంటర్ రెండో సంవత్సరంలో 66 మంది పరీక్ష రాయగా 38 మంది పాస్ అయ్యారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరంలో 10 మంది పరీక్ష రాయగా అందులో 4 పాస్ అయ్యారు. రెండో సంవత్సరంలో 14 మంది పరీక్ష రాయగా 7 మంది పాస్ అయ్యారు.

సత్తా చాటిన సర్కారు విద్యార్థులు



యువరాజ్ సింగ్ బైపీసీ 952 /1000 | అశ్విని బైపీసీ 959 /1000



అకిల ఎంపీసీ 442 /470 | శిరీష బైపీసీ 959 /1000 | అశ్విని ఎంపీసీ 439 /470



అరవింద్ ఎంపీసీ 966 /1000 | ఆనంద ఎంపీసీ 440 /470

కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎమ్‌జేపీ, కస్తూర్బా, ఎస్టీ గురుకుల కళాశాలలో చదివిన విద్యార్థులు ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి సత్తా చాటారు. ప్రయివేటు కాలేజీలకు ధీటుగా మార్కులు సాధించి ఆదర్శంగా నిలిచారు.

దౌల్తాబాద్‌లో కంటి వైద్య శిబిరం

దౌల్తాబాద్: మండల కేంద్రంలో మంగళవారం మహబూబ్‌నగర్ కందూరు రాంరెడ్డి ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరం విజయవంతమైంది. ఇందులో 35 మందికి పరీక్షలు నిర్వహించారు. ఇందులో 11 మందికి శస్త్ర చికిత్స అవసరమని, వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తామని వైద్యురాలు జ్యోతి తెలిపారు. కార్యక్రమంలో సిబ్బంది సత్యనారాయణగౌడ్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు వీరన్న ఉన్నారు.

చదువులో నిర్లక్ష్యం చూపొద్దు

దోమ: తల్లిదండ్రులు విద్యార్థుల చదువుపై నిర్లక్ష్యం చూపొద్దని ఎంఈఓ వెంకట్ సూచించారు. మంగళవారం మండల పరిధిలోని దిర్సంపల్లి, ఐలాబాద్‌తండా, గోవింద్‌బుధ్యాతండా, బట్లచందారం గ్రామాల్లో తిరుగుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కేశవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

యువతి వివాహానికి చేయూత

కుల్కచర్ల: ఆడ పడచులకు అండగా ఉంటామని పటేల్‌చెరువుతండా మాజీ సర్పంచ్ శాంతిబాయితులసీరాం అన్నారు. గ్రామానికి చెందిన కేతావత్ లక్ష్మిరాము కుమార్తె అంబిక వివాహం సందర్భంగా మంగళవారం క్వింటాలు బియ్యం, మంచినూనె డబ్బా, వంట సామగ్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు లోకేష్, రాహుల్, శంకర్, హన్మంతు తదితరులు పాల్గొన్నారు.

దోమ మండల కేంద్రంలో..



పి. అనూష ఎంపీసీ 453/470 | కౌసల్య, సీఈసీ 442/500



జె.సిద్దార్థ, బైపీసీ 881/1000 | ఏ.అనిల్, ఎంపీసీ 942 /1000



ఎం.శిరీష, హెచ్ఈసీ 436 /500 | రవితేజ, సీఈసీ 442/500

దోమ: దోమ మండల కేంద్రంలోని జూనియర్ కళాశాల విద్యార్థులు మెరుగైన ఉత్తీర్ణత సాధించారు. మొదటి సంవత్సరంలో 103 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా అందులో 49 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 84 మంది విద్యార్థులకు 45 మంది విద్యార్థులు పాసయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ రూపలక్ష్మి తెలిపారు.

పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

కేశంపేట: చిరుధాన్యాలతో కూడిన పోషకాహారం తీసుకోవడంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ షాద్‌నగర్ సెక్టార్ సీడీపీఓ షబానా అన్నారు. పోషణ్ పక్షోత్సవాల్లో భాగంగా ఐసీడీఎస్ ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిధిలోని నిర్దవెల్లి, చౌలపల్లి గ్రామాల్లో పోషకాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్దవెల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. తల్లిపాల ఆవశ్యకతను వివరించారు. పుట్టిన బిడ్డకు వెంటనే తల్లిపాలను తాగించాలని ఆమె సూచించారు. బాలింతలు, గర్భిణులు విధిగా పోషకాహారాలను తీసుకోవాలని తెలిపారు. శిశువులకు క్రమం తప్పకుండా టీకాలను వేయించాలని సూచించారు. చౌలపల్లిలో నిర్వహించిన కార్యక్రమంలో కొత్తపేట సెక్టార్ సూపర్‌వైజర్ సమంత పాల్గొని తగిన సూచనలు చేశారు. సూపర్‌వైజర్ దివ్యసింగ్ పాల్గొన్నారు.

పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో..



భవానీ ఎంపీసీ 463/470 | పూజిత ఎంపీసీ 953/1000 | విజయ్ సీఈసీ 415/500

పరిగి: మున్సిపల్ పరిధిలోని తుంకుల్‌గడ్డ సమీపంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో సత్తా చాటారు. మొదటి సంవత్సరంలో మొత్తం 158 మంది విద్యార్థులకు గాను 75 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ద్వితీయ సంవత్సరంలో మొత్తం 106 మంది విద్యార్థులకు గాను 78 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. జిల్లాలోనే పరిగి ప్రభుత్వ కళాశాల మొదటి స్థానంలో నిలిచింది. ఎంపీసీ మొదటి సంవత్సరం విద్యార్థిని భవాని 470 మార్కులకు గాను 463 సాధించింది. ఎంపీసీ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని పూజిత 1000 మార్కులకు గాను 953 మార్కులు సాధించింది. సీఈసీ మొదటి సంవత్సరంలో మూడావత్ విజయ్ 500 మార్కులకు గాను 415 సాధించి అందరికి ఆదర్శంగా నిలించాడు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను తల్లిదండ్రులు, అధ్యాపక బృందం అభినందించారు.

వికలాంగత్వాన్ని జయించిన విజయ్..

దోమ మండలం దిర్సంపల్లి తండాకు చెందిన విజయ్ పరిగి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సీఈసీ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. కుటుంబాన్ని పోషించేందుకు తల్లిదద్రులు పూణేకు వలస వెళ్లారు. విజయ్‌కు రెండు కాళ్లు లేవు. కళాశాలకు తోటి స్నేహితుల సాయంతో వచ్చి చదువుకునేవాడు. కష్టపడి చదివి మొదటి సంవత్సరంలో 500 మార్కులకు గాను 415 మార్కులు సాధించి తోటి వారికి ఆదర్శంగా నిలిచాడు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు



మమత, హెచ్ఈసీ 463/500 | హారిక, హెచ్ఈసీ 891/1000 | మహేశ్‌కుమార్, 957 బైపీసీ

అనంతగిరి: వికారాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి సత్తా చాటారు. ఇంటర్ ఫస్టియర్‌లో మొత్తం 196మంది పరీక్షలు రాయగా 103మంది పాసయ్యారు. రెండో సంవత్సరంలో 150మంది పరీక్షలు రాయగా 106మంది ఉత్తీర్ణులయ్యారని (71శాతం)కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను, అధ్యాపకులను అభినందించారు.

సత్తాచాటిన గురుకుల విద్యార్థి

బషీరాబాద్: మల్కాన్‌గిరికి చెందిన పూలమణి, దస్తప్ప దంపతుల కొడుకు ఎం.మహేశ్ కుమార్ సంగారెడ్డి జిల్లా కొండాపూర్ ఎస్సీ గురుకులంలో చదివి ఇంటర్ బైపీసీలో 957 మార్కులు సాధించాడు.